## డీ మార్ట్‌లో ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

**వికారాబాద్, జూలై 7, ప్రభాతవార్త :** టీంలీస్ సర్వీసెస్ లిమిటెడ్ (హైరింగ్ డి-మార్ట్ కోసం) హైదరాబాద్ నందు ఉద్యోగాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనా అధికారి షేక్ అబ్దుస్ సుభాన్ ఒక ప్రకటన తెలిపారు. జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయము, ఐటిఐ క్యాంపస్ వికారాబాద్ నందు బుధవారం ఉదయం 10.30 గంటలకు జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. డి-మార్ట్ నందు సుమారు 200 (క్యాషియర్, సేల్స్ అసోసియేట్స్) పోస్టులు ఉన్నాయని పేర్కొన్నారు. కనీస వయస్సు 18 నుంచి 24 సంవత్సరాల లోపు నిరుద్యోగ యువతీ యువకులు అందరూ అర్హులని ఆయన తెలిపారు. ఇట్టి ఉద్యోగాలకి పదవ తరగతి అంతకంటే ఎక్కువ (పాస్ లేదా ఫెయిల్), విద్యా అర్హత కలిగి ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఇట్టి ఉద్యోగాలు హైదరాబాద్ లో ఉన్నాయని, ఈ జాబ్ మేళ ద్వారా ఎంపిక అయినా వారికీ నేరుగా ఉద్యోగం కల్పించబడునని ఆయన తెలిపారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు జాబ్ మేళా నిర్వాహకుడు మియా సాబ్ 9676047444 ద్వారా సంప్రదించవచ్చున్నారు.





రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## వీధికుక్క దాడిలో వృద్ధుడి మృతి

**మర్పల్లి, జూలై 7, ప్రభాతవార్త :** వీధి కుక్కల దాడిలో వృద్ధుడు మృతిచెందిన సంఘటన ఇది. మర్పల్లి మండలం ఘణాపూర్ గ్రామానికి చెందిన వడ్ల నాగమూర్తి (70) శనివారం ఉదయం చెత్త వేయడానికి ట్రాక్టర్ వద్దకు వెళ్లగా అదే సమయంలో వచ్చిన వీధి కుక్క ఆయనను కరిచింది. చుట్టుపక్కల వారు దాన్ని గమనించి కుక్కను తరిమివేశారు. గాయాలపాలైన వృద్ధున్ని అప్పటికప్పడే సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ నాగమూర్తి ఆదివారం రాత్రి మృతిచెందారని కుటుంబీకులు తెలిపారు. అదే గ్రామానికి చెందిన మరో వృద్ధుడిపై కుక్క దాడి చేసి ముక్కు కొరికివేసింది.

కుక్కల బారి నుంచి ప్రజలను కాపాడాలని పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శికి మెమోరాండం సమర్పించారు. ఇలా ఉండగా మర్పల్లి మండలంలో చాలా గ్రామాల్లో వీధికుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. స్కూలుకు వెళ్లే విద్యార్థులపై కుక్కలు మొరుగుతూ వెంటపడుతున్నాయి. దీంతో చాలామంది తమ పిల్లల్ని బడికి పంపేందుకు భయపడుతున్నారు.

### అవినీతి తహశీల్దార్‌పై
## బదిలీ వేటు

**ప్రభుత్వ సీలింగ్ భూమిని అక్రమార్కులకు కట్టబెట్టారని ఆరోపణలు**

**స్థానిక నేతల ఫిర్యాదుపై విచారణ**

**నిజాలు నిగ్గుతేలడంతో చర్యలు**

**నూతన అధికారిగా వెంకటేశ్వరి నియామకం**

**పరిగి, జులై 7 ప్రభాతవార్త :** పరిగి మండల తహశీల్దార్‌గా ఉన్న ఆనందరావును కలెక్టరేట్ కార్యలయమునకు బదిలీ చేస్తు.. నూతన తహాసిల్‌దార్‌గా వెంకటేశ్వరిని నియమిస్తూ ఉన్నత అదికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఇంతకు మందు ఉన్న తహశీల్దార్ ఆనందరావు పరిగి మండలము రంగంపల్లి గ్రామానికి చెందిన ప్రభుత్వ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారని, సుమారుగా 20 ఎకరములకు పైగా ప్రభుత్వ సీలింగ్ భూమిని అక్రమార్కులకు రిజిస్ట్రేషన్ చేశారని, పరిగి మండలము గోవిందపూర్ గ్రామములోని ప్రభుత్వ సీలింగ్ భూమిని కూడ అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారని ఆయనపై ఆరోపణలు తీవ్రం అయ్యాయి. ఈ విషయంపై ఆయా గ్రామస్తులు ప్రజా సంఘాల నాయకులు జిల్లా అధికారులకు పిర్యాదు చేశారు. జిల్లా అదికారులు పూర్తి స్తాయిలో విచారణ చేయగా ప్రభుత్వ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారని పరిశీలినలో తెలడంతో తహసిల్‌దార్ ఆనందరావుపై చర్యలు తీసుకొని జిల్లా కార్యాలయమునకు బదిలీ చేయడంతో చర్చనీయాంశమైంది.

## భార్య మందు మానమందని
### డ్రైవర్ ఆత్మహత్య

**శామీర్‌పేట్, జూలై 7, ప్రభాతవార్త:** భార్యతో గొడవపడి ఓ వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..శామీర్‌పేట్‌కు చెందిన బొసాల నరసింహ (26) డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అతని భార్య గర్భవతి కావడంతో అమీంపేట్ లోని తన తల్లి ఇంటికి వెళ్లగా నరసింహ వృత్తిరీత్యా డ్రైవర్ కావడంతో ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రానికి వెళ్లాడు. ఈనెల 6న నరసంహ తిరిగి ఇంటికి వచ్చి భార్యకు పోన్ చేసి తిరిగి రావాలని కోరాడు. మద్యం తాగడం మానేస్తే వస్తానని భార్య చెప్పడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. అనంతరం నరసింహ పోన్ కాల్స్‌కు ఆమె స్పందించలేదు. దీంతో ఆమె అల్లుడు తిమ్మయ్య సోమవారం ఉదయం అతని ఇంటికి వెళ్లి చూడగా తలుపులు లోపలి నుంచి తాళం వేసి ఉండటాన్ని గమనించాడు. వెంటిలెటర్ నుంచి చూడగా నరసింహ ఉరివేసు కొని ఉండటంతో తలుపు మిగతా 4లో

**యమ పాశాలు**

### అడుగడుగునా...
# సవాళ్లు



మోటారుతో చేలు తడుపుకుంటున్న రైతు (ఫైల్ ఫోటో)



బోరు మోటారును స్టార్ట్ చేస్తున్న రైతు (ఫైల్ ఫోటో)

ప్రకృతి కరుణిస్తే నాలుగు గింజలు. కన్నెర్ర చేస్తే నష్టాలు. కష్టం బారెడు దక్కేది మూరెడు. అడుగడుగునా సవాళ్లు, బతుకంతా కష్టాలు. ఇన్ని మాటలూ అన్నం పెట్టే రైతన్నల గురించే. ఇవి చాలవు అన్నట్లు రాష్ట్రంలో రైతులకు విద్యుత్ ప్రమాదాలు, విష పురుగుల కాట్లు మరో పెను సమస్యగా మారాయి.

**వ్యవసాయ భూముల్లో పొంచి ఉన్న మృత్యుద్వారాలు**

**ప్రమాదకర పరిస్థితులతో రైతన్నల సహవాసం**

**విద్యుదాఘాతం, విష సర్పాల కాటుతో విగత జీవులవుతున్న అన్నదాతలు**

**ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వ్యవసాయాధికారులు**

**గ్రామాల్లో ఊపందుకున్న సాగు పనులు**

**ధారూరు, జూలై 7, ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన వర్షాలతో వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి. రైతులు, కూలీలు పొలం ప నుల్లో నిమగ్నమవుతున్నారు. పొలం పనుల నిర్వహణలో నిమగ్నమైపోతున్న పలువురు అన్నదాతలు ఏటా తరచు ప్రమాదాల బారిన పడుతున్నారు. ముఖ్యంగా విద్యుతాఘాతం, విష సర్పాలు, కీటకాల బారిన పడుతుండటంతో ప్రాణాల మీదకు వస్తోంది. కొన్ని సందర్భాల్లో ప్రాణాలు కోల్పోతున్న ఉదంతాలు చోటుచేసుకుంటున్నాయి. ప నుల ఒత్తిడి, ఏమీ జరగదులే అన్న నిర్లక్ష్య ధోరణి రైతులు, కూలీల కొంపముంచుతోందని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. చిన్నపాటి అజాగ్రత్త కారణంగా బాధితుల కుటుంబాల్లో తీరని శోకం ఏర్పడుతోంది. కొన్ని సందర్భాల్లో కుటుంబానికి జీవనాధారంగా ఉన్న వ్యక్తి అకాల మరణంతో ఆ కుటుంబ సభ్యులు రోడ్డున పడుతున్నారు.

పొలాల్లో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలు, ట్రాన్స్‌ఫార్మర్లు, మోటార్లు రైతుల ప్రాణాలు తీస్తున్నాయి. వ్యవసాయ పనులు చేసేటప్పుడు పొరపాటున చూసుకోకుంటే పొలాల్లోనే ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితి.

**ముందస్తు జాగ్రత్తలు ఇలా..**

బోరు మోటర్లు స్టాచ్ చేసేప్పుడు జాగ్రత్తలు పాటించాలి స్టార్టర్లు బిగింపు మోటారు కనెక్షన్ మరమ్మతులు, ట్రాన్స్‌ఫార్మర్లు వేసే సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. స్టార్టర్లు, మోటార్లకు మూతలు బిగించాలి విద్యుత్తు నేరుగా స్టార్టర్లకే సరఫరా అయ్యేలా ఉంచవద్దు, ఫీజుల ు తప్పనిసరిగా అమర్చుకోవాలి. తీగలు తెగి ఉన్నా ట్రాన్స్ ఫార్మర్ మరమ్మత్తులు లైన్మెన్ లేదా, విద్యుత్ శాఖ హెల్పర్ సాయంతో విద్యుత్తు సరఫరా నిలిపివేసి సరి చేయించుకోవాలి. మోటారు స్విచ్ వేసేటప్పుడు చాలా ప్రమాదాలు జరుగుతున్నాయి. విద్యుత్తు బోర్డులు సరి చేయించుకోవాలి. వర్షంతో తడిగా మారితే చేతికి తొడుగులు, కాళ్లకు చెప్పులు తప్పక ధరించాలనీ విద్యుత్ శాఖ అధికారులు చెబుతున్నారు.

**లోపాలు తక్షణమే గుర్తించాలి**

నాట్లు వేసే సమయం కావడంతో విద్యుత్ అవసరం ఎక్కువగా ఉంటుంది. ఈ నేపథ్యంలో విద్యుత్ ప్రమాదాల జరగకుండా పంపిణీ సంస్థలు రైతులకు అవగాహన కల్పించాలి. తరచూ మరణ మృదంగం వినిపిస్తున్న నేపథ్యంలో విద్యుత్ సిబ్బంది లోపాలు ఎక్కడున్నాయో తక్షణమే గుర్తించి సరిదిద్దాలి.

పొలాలతో పాటు ఇళ్ల మధ్య ఉన్న విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్లలోని సమస్యలను పరిష్కరిం చాలి. అప్పుడే ప్రమాదాలకు అడ్డుకట్టపడుతుంది. మిగతా 4లో




వికారాబాద్‌లో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు జరుపుకుంటున్న దృశ్యం

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు

ప్రజా సమస్యలపై నిరంతర పోరాటలు కొనసాగాలని నేతల పిలుపు

## ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయద్దు

**దరఖాస్తుల పరిశీలనలో జాప్యం చేయకండి**

**ప్రజావాణి వినతులపై ఉన్నతాధికారుల ఆదేశం**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 7, ప్రభాత వార్త:** ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే సంబంధిత అధికారులు పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన మిగతా 4లో



దరఖాస్తులు స్వీకరిస్తున్న అదపపు కలెక్టర్ విజయేందర్

# కొత్త సెగ్‌మంటలు

**నేతల తల రాత మార్చనున్న పునర్విభజన**

**ఉమ్మడి జిల్లాలో అదనంగా నాలుగు అసెంబ్లీ సెగ్మెంట్‌లు రావచ్చని అంచనా**

**నియోజకవర్గానికి 2 లక్షల ఓటర్ల ప్రాతిపదికన విభజన**

**శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, మహేశ్వరం, చేవెళ్ల నియోజకవర్గాలలో అత్యధిక ఓటర్లు**

**నవాబ్‌పేట, గండ్వీడ్ వేరే సెగ్మెంట్లకు మారే అవకాశం**

**కొత్త స్థానాలపై ఉమ్మడి జిల్లా నేతల కన్ను**

**అయోమయంలో అనుచరగణం**

**పెద్ద నేతలు దూరమైతే తమకు దిక్కెవరని గుబులు**

**బిగ్ బాస్‌ల నిర్ణయంపైనే ద్వితీయ శ్రేణి నేతల భవితవ్యం**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆశావహులపై పునర్విభజన పిడుగు**



**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికల్లా నియోజకవర్గాల పునర్విభజన ఖాయంగా కనిపిస్తోంది. ప్రస్తుతమున్న 119 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి 153కి పెరుగుతాయని, అందులో 60 స్థానాలను మహిళలకు కేటాయిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించినట్లు రాజకీయవర్గాలు చెబుతున్నాయి. వచ్చే ఏడాది నుంచి పునర్విభజన ప్రక్రియ మొదలయ్యే అవకాశాలున్నాయి. ఇందుకు సంబంధించిన జనాభా, ఓటర్ల సంఖ్య, కులాల వారీగా ఓటర్ల సంఖ్య, ముసాయిదా జాబితా, ఆఖరి జాబితా తదితర ప్రక్రియ వేగమంతం చేయనున్నారు. 2004లో అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన తర్వాత తాజాగా కొత్త నియోజకవర్గాలు ఏర్పడనున్నాయి. ఉమ్మడి జిల్లాలో కొత్తగా కనీసం నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలు ఏర్పడవచ్చని అంచనా వేస్తున్నారు. ప్రతి నియోజకవర్గానికి 2 లక్షల ఓటర్లను గణించి విభజించనున్నారు. శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, మహేశ్వరం, చేవెళ్ల నియోజకవర్గాలలో అత్యధిక ఓటర్లు ఉన్నారు. వికారాబాద్ జిల్లాకు ఆనుకుని రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల పరిధిలోకి రెండు, మూడు మండలాలు వెళ్లవచ్చని భావిస్తున్నారు. వికారాబాద్ నియోజవర్గం నుంచి నవాబ్‌పేట, పరిగి నియోజకవర్గం నుంచి గండ్వీడ్ వేరే సెగ్మెంట్లకు మారవచ్చని అంచనా వేస్తున్నారు. చేవెళ్ల నియోజకవర్గ పరిధిలో ఉన్న షాబాద్, శంకర్‌పల్లి నియోజకవర్గాలు ఏర్పడవచ్చని భావిస్తున్నారు. ఉమ్మడి జిల్లా నేతలు కొత్త అసెంబ్లీ సెగ్మెంట్లపై కన్నేశారని తెలుస్తున్నది. ఇప్పటికే ఓ దఫా సమాచాలోచనలు కూడా జరిపారని తెలుస్తున్నది. ఉమ్మడి జిల్లా రాజకీయాలను శాసించిన బడా నేతలు కొత్త వాటిపైనే దృష్టి పెట్టారని తెలుస్తున్నది. 2027 నాటికల్లా పునర్విభజన చేపట్టవచ్చని అధికార కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నేతలు కొత్త సెగ్మెంట్లపై ఆసక్తి కనబరుస్తున్నారు. అయితే, తాము నమ్ముకున్న నేతలు ఇతర ప్రాంతాలకు వెళితే తమ పరిస్థితి ఏమిటని ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులు ఆందోళన చెందుతున్నారు. ఇన్నాళ్లూ తమకంటూ ప్రత్యేక అనుచర గణాన్ని ఏర్పరుచుకున్న బడా నేతలు దూరమైతే తమకు దిక్కెవరని అంటున్నారు. ద్వితీయ శ్రేణి నాయకులు రాజకీయ భవిష్యత్తు పెద్ద నేతలు వేసే నిర్ణయాలపైనే ఆధారపడి ఉంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో చాలామంది అధికార పార్టీ నేతలకు టిక్కెట్లు డౌటేనని అంటున్నారు. పార్టీలో కొనసాగుతున్నా తగిన ప్రాధాన్యత లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్, మండల, జిల్లా పరిషత్ ఎన్నికల్లో టిక్కెట్లు లభించడం కష్టతరమైన ప్రస్తుత పరిస్థితిలో పునర్విభజన అంశం వారికి పిడుగుపాటు లాంటిదని అనుకుంటున్నారు. 2028 శాసనసభ ఎన్నికల నాటికి అధికారపార్టీలో కొనసాగుతారా, ఇతర పార్టీల్లోకి వెళతారా వేచి చూడాల్సిందే.




కమిషనర్ చంద్రప్రకాష్‌రెడ్డిని సన్మానిస్తున్న బిజెపి నాయకులు

**ప్రజా సమస్యల పరిష్కారానికి**
## సహకరిస్తాం
**మేడ్చల్ కమిషనర్‌కు బిజెపి నేతల హామీ**

### ఫార్మాసిటి రైతులకు
## న్యాయం చేసింది మేమే

**మాజీ మంత్రి సబిత**

**కందుకూరు, జూలై 7, ప్రభాతవార్త:** ఫార్మాసిటీలో భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేసిన ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమని మహేశ్వరం శాసన సభ్యురాలు మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని కందుకూరు మండలంలో ఫార్మాసిటి ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కీలకపాత్ర పోషించిందన్నారు. గత ప్రభుత్వంలో తీసుకున్న ప్రత్యేక చొరవతోనే, ఎకరా నష్టపోయిన రైతులకు ఒక కుంట భూమి చొప్పున ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆ విజ్ఞప్తిని అంగీకరించిన అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మిగతా 4లో



నెంబర్ కేటాయింపు కార్యక్రమంలో మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి

# అక్కడ అదో గ'మ్మత్తు'

**సీఎం సొంత జిల్లాలో పుట్టగొడుగుల్లా అక్రమ రిసార్టులు**

**ఇల్లీగల్ బోటింగ్‌తో నిలువు దోపిడీ**

**అనుమతులు లేకుండా వీకెండ్‌లో జోరుగా ఆన్‌లైన్ బుకింగ్**

**ఆటవిడుపు కోసం భారీగా తరలి వస్తున్న యువత**

**చట్టవ్యతిరేక కార్యకలాపాలను పట్టించుకోని అధికార యంత్రాంగం**

**రిసార్టుల కోసం సాగునీటి ప్రాజెక్టులను కబ్జా చేస్తున్న బడా బాబులు**

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** సీఎం రేవంత్‌రెడ్డి డ్రగ్స్, గంజాయిపై చాలా సీరియస్‌గా ఉన్నారు. ఎక్కడ గలీజ్ దందా జరిగినా ఉక్కుపాదంతో అణిచివేయాలని ఆదేశించారు. విద్యాసంస్థలలో మత్తుపదార్థాలు దొరికితే యాజమాన్యాలపై చర్యలకూ సిద్ధమంటూ ప్రకటించారు. కానీ.. సీఎం సొంత జిల్లాల్లో అనేక రిసార్టులలో గలీజు దందా సాగుతున్నా అధికార యంత్రాంగం తీసుకున్న చర్యలు నామమాత్రంగా ఉండటం విమర్శలకు దారి తీస్తోంది. ఈ రిసార్టుల జోలికి వెళ్లకపోవడానికి గల కారణం.. వాటి వెనకాల బడా బాబులు ఉండటమేనని ఆరోపణలు వస్తున్నాయి, వికారాబాద్ జిల్లా కేంద్రం చుట్టూ పుట్టగొడుగుల్లా రిసార్టులు పుట్టుకొచ్చాయి. ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ చేసుకుంటూ నగరవాసులు వీకెండ్స్ ఎంజాయ్ చేస్తున్నారు. ఇక్కడికి వస్తున్న వారు ఎవరు, వారు నిజంగా ఫ్యామిలీతో వచ్చారా.. లేక ఇంకెవరైనా ఉన్నారా వంటి కోణంలో అధికారులు ఆరా తీయడం లేదు. అక్రమ రిసార్టులను నిలవరించేందుకు సహసం చేయడం లేదు. అడ్డూ అదుపూ లేని కారణంగా రాజధాని నుంచి చాలామంది వీకెండ్స్ ఎంజాయ్ చేసేందుకు వస్తున్నారు. ఇక్కడ నెల కొన్న రిసార్టులలో చాలావరకు అనుమతులు లేవు. పలు రిసార్టులలో చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ క్రమంలో రిసార్టు యజ మానులు ఇల్లీగల్ బోటింగ్ నిర్వహిస్తూ అందినంత దండుకుంటున్నారు. రైతుల కోసం నిర్మించిన సాగునీటి ప్రాజెక్టులు ఇప్పుడు బడాబాబుల కబంధ హస్తాల్లో ఉన్నాయి. సాగునీరు కావాలని అధికార యంత్రాంగాన్ని కూడా ప్రశ్నించలేని రైతన్నల గోడును ప్రజాప్రతినిధులు కూడా పట్టించుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. గత ఐదారేండ్లుగా రిసార్టులలో విచ్చలవిడి వ్యాపారం చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అక్రమ రిసార్టులు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నా పట్టించుకునే నాథుడు లేకపోవడం గమనార్హం. టూరిజం అనుమతులు లేకుండా శని, ఆదివారాల్లో ఆన్‌లైన్ బుకింగ్ ద్వారా రిసార్టుల యజమానులు దందాలు మిగతా 4లో



## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



**షాద్‌నగర్, ప్రభాతవార్త, జులై7 :** మందకృష్ణ మాదిగ అలుపెరగని పోరాట యోధుడని, బహుజన నాయకుడిగా అనేక ఉద్యమాలు చేసి పేదల పక్షాన నిలిచాడని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ అన్నారు. మందకృష్ణ మాదిగ జన్మదినంతో పాటు ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాలనురంగారెడ్డిజిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పెంటనోళ్ల నరసింహ్మ మాదిగాఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీ ఎస్‌రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ హాజరై జెండావిష్కరణ గావించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మూడు దశాబ్దాల సుధీర్ఘఉద్యమాన్ని ప్రజలహృదయాల్లో సజీవంగా నలిపి రాజీలేని పోరాటాని నడిపి విజయం తెలియని జాతులకు ఘన విజయాన్ని అందించిన ఉద్యమ నేతమందకృష్ణ మాదిగ అన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి భూషణ్, గూడెపు ప్రవీణ్, సురేష్, లింగం, సుదర్శన్, వెంకటేష్, సత్యం, యాదయ్య, దశరథ్, శివ, ఇంటిక్యాల రాజు, మహేందర్, కృష్ణ, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## బుగ్గయ్యగౌడ్ సేవలు చిరస్మరణీయం

### కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కడ్తాల్, జులై 7, ప్రభాతవార్త:** అమనగల్లు మాజీ ఎంపిపి కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వర్గీయ బుగ్గయ్యగౌడ్ లేని లోటు కాంగ్రెస్ పార్టీకి, ప్రజలకు తీరని లోటు అని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కడ్తాల్ మండలం ఏక్వాయిపల్లి సర్పంచ్, ఉమ్మడి అమనగల్లు మండల ఎంపీపీగా ప్రజలకు ఎనలేని సేవలు చేశారని, అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి ఎంతగానో సేవలు చేసి పల్లెలు, తండాలను అభివృద్ధికి తోడ్పాటునందించారని గుర్తు చేశారు. పేద ప్రజల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని, కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలకు ఎంతో శ్రమించారని ఆయన పేర్కొన్నారు. బుగ్గయ్యగౌడ్ 4వ, వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బుగ్గయ్యగౌడ్ నివాసంలో అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆయన సతీమణి, ఏక్వాయిపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యురాలు ఉమావతి, కుమారుడు రవికాంత్ గౌడ్, కరుణాకర్ గౌడ్, పిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, గుడురు శ్రీనివాస్ రెడ్డి, యట నరసింహ, వేంకటేష్, యాదయ్యగౌడ్, శంకర్, తదితరులు పాల్గొన్నారు .

## ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ

**చౌడపూర్ జులై 7 ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల సంఘం ఆధ్వర్యంలో 31వ ఆవిర్భావ దినోత్సవం,మందకృష్ణ మాదిగ పుట్టిన రోజు సందర్భంగా జెండా ఎగరవేసి, కేక్ కట్ చేశారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మొగులయ్య, పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి మందిపాల్ వెంకట్, అంబేద్కర్ యువజన సంఘాల మండల అధ్యక్షుడు పరిగి అశోక్, మందిపాల్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మొగులయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్పటి అశోక్, మండల ప్రధాన కార్యదర్శి కోస్గి కుమార్,ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య, చౌడాపూర్ గ్రామం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మిద్దె ప్రభు ,ఉపాధ్యక్షుడు పరిగి భరత్,అంబేద్కర్ సంఘాల సలహాదారుడు మొగిలిగిద్ద ప్రసాద్, మల్కాపూర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు గోవర్ధన్,చెన్నయ్య,ఆనంద్,శ్రీను,నరసింహులు,బస్నీ నర్సింలు. రవి. నరసింహానాయక్. నసీర్. జంగయ్య. చందు, రాజు ,కర్ణాకర్,మాసయ్య,లింగం,సామి,శ్రీనివాస్, శివ, జంగయ్య,మాసయ్య, లింగం పాల్గొన్నారు.

## మంత్రి వివేక్ ను కలిసిన పరిగి ఎమ్మెల్యే

**పరిగి జులై 7 ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో భాగంగా ఇటీవల కార్మిక ఉపాధి, శిక్షణ, కర్మాగారాములు, గనులు మరియు భూగర్భ శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి పదవీ బాధ్యతలు చేపట్టిన గడ్డం వివేక్ వెంకటస్వామిని,సంగారెడ్డిజిల్లా అబ్జర్వర్,పరిగిఎమ్మెల్యే,వికారాబాద్ డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్‌రెడ్డిసచివాలయంలోని మంత్రి చాంబర్‌లోమర్యాదపూర్వకంగాకలిసి,శుభాకాంక్షలుతెలిపారు..ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్చం అందించి,శాలువాతో సత్కరించారు..మంత్రిగా ప్రజలకుసేవచేసేపనిలో ఆయన విజయవంతం కావాలని ఆకాంక్షి ంచారు..ఈ కార్యక్రమంలో కోఅబ్జర్వర్ దయాకర్, కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ నవాబ్ మీర్ అలీమ్ ఖాన్,పటాన్ చెరువు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ,తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ

**చౌడపూర్ జులై 8 ప్రభాతవార్త :**

పరిగిఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ఆదేశాలతో, కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు ఎల్పటి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలోచౌడాపూర్ మండలంలోని మల్కాపూర్‌గ్రామ పంచాయితీలోఇందిరమ్మ ఇండ్లలబ్ధిదారులకు ప్రొసీడింగ్‌లు అందజేసి ,ఇండ్ల నిర్మాణాలకుభూమిపూజ చేశారు..ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుఎల్పటి అశోక్ కుమార్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికలో ఇచ్చిన మాటప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికీవిడతలవారీగా ఇందిరమ్మ ఇండ్లు తప్పకుండా ఇస్తామన్నారు. .ప్రభుత్వం పేదవారికి సొంతింటి కలను నెరవేరుస్తుందని, రెండవవిడతలోఇందిరమ్మఇంటికి అర్హులైతే, ప్రజా పభుత్వంలో తప్పకుండాఇండ్లనుమంజూరు చేస్తామన్నారు.. ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు గోపాల్‌నాయక్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చెన్నయ్య, రాజేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటయ్య, రాములు, మన్యం, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాము, ఇందిరమ్మ ఇండ్ల లబ్ది దారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ అభివృద్ధికి సహకరించాలి

**కుల్కచర్ల,జులై7, ప్రభాతవార్త :** మార్కెట్ కమిటీలో ఉన్న సభ్యులు వ్యవసాయమార్కెట్ కమిటీ అభివృద్ధి దిశగా కృషి చేయాలని మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు. సోమవారం కుల్కచర్లమండల కేంద్రంలోని కమిటీ కార్యాలయంలోసమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా కార్యదర్శి విజయ్ కిషోర్ పదోన్నతి పై వెళ్లడంతో వీడ్కోలు తెలియజేస్తూ ఇన్చార్జి కార్యదర్శిగా వచ్చిన సారంగపాణి కి ఆహ్వానం పలుకుతూ ఘనంగా సన్మానించారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామ్మోహన్ శర్మ, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, డైరెక్టర్లు తమ్మలి రామచంద్రయ్య, నాగని ఎల్లయ్య, పలువురు డైరెక్టర్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం

**కేశంపేట జులై 7 ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోని బైర్కాన్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గాదె కాడి సాయిలు సోమవారం తెల్లవారుజామున ఆకస్మికంగా మృతి చెందాడు. విషయాన్ని గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రూప్లా నాయక్ కేశంపేట తాజా మాజీ జడ్పిటిసి విశాల శ్రవణ్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే స్పందించిన విశాల శ్రవణ్ రెడ్డి మృతుడి అంత్యక్రియల నిమిత్తం 6వేల రూపాయలను, మాజీ సర్పంచ్ రూప్ల నాయక్ 1000 రూపాయలను మృతుడి కుటుంబ సభ్యులకు రూప్ల నాయక్ ద్వారా అందజేశారు. అంత్యక్రియ నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేసిన మాజీ జడ్పిటిసి విశాల శ్రవణ్ రెడ్డికి మరియు మాజీ సర్పంచ్ రూప్ల నాయక్ కు మృతుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన బస్సు సర్వీస్ ప్రారంభం

**కేశంపేట జులై 7 ప్రభాతవార్త :**గ్రామానికి బస్సు వచ్చింది ఆనందంలో గ్రామస్తులు. కేశంపేట మండల పరిధిలోని కొత్తపేట కొత్తపేట గ్రామం నుండి మెహదీపట్నం వరకు నూతన బస్సు సర్వీసును మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ పట్లూరి జగదీశ్వర్ గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ మాట్లాడుతూ.. రు. గ్రామానికి నూతనబస్సు సర్వీసు నడపటానికి సహకరించిన షాద్ నగర్ శాసనసభ్యుడు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు, బస్సు వచ్చేందుకు కృషిచేసిన పట్లూరి జగదీశ్వర్ అప్పకు గ్రామస్తులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పట్లూరి మహేశ్వర్, సింగిల్ విండో డైరెక్టర్ ఆంజనేయులు,కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు అంజయ్య, నాయకులు రంగు శంకర్, గణేష్, గోవిందు గోపాల్, ఉస్మాన్, శ్రీధర్, నాగుల కుమార్, కుతుబుద్దీన్ , నరసింహారెడ్డి, సురేష్, అంజయ్య గౌడ్, కల్లుసాయిలు, బాలరాజ్, రవియాదవ్, సురేష్, ప్రసాద్, అశోక్, యాదయ్య ,నరేష్, ప్రవీణ్, కలీల్, ఆంజనేయులు, రామకృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నరికిన తాటి చెట్లకు రూ. లక్ష చెల్లించాలి: నారాయణ గౌడ్



రిలే నిరహార దీక్ష చేపట్టిన గీత కార్మికులకు మద్దతుగాపాల్గొని మాట్లాడుతున్న రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షుడు అంబల నారాయణ గౌడ్ తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, జులై7, ప్రభాత వార్త:**

నరికిన తాటి చెట్లకు చెట్టుకు లక్షా రూపాయల పరిహారం గీత కార్మికులకు రీయల్ వ్యాపారస్తులు చెల్లించాలని రాష్ట్ర కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడు అంబల నారాయణ గౌడ్ డిమాండ్ చేశారు. పోచారం మున్సిపల్ పరిధిలోని కొర్రెములలో ఓ రియల్ వ్యాపారి లే అవుట్ కొరకు దాదాపు 70 తాటి చెట్లను రాత్రికి రాత్రి నరికివేశారు. దీంతో తాటి వనంపై ఆధారపడిన కొర్రెముల కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో తమకు న్యాయం చేయాలని కోరుతూ సంఘటన స్థలివద్దనే నిరవధిక నిరహార దీక్షలు చేపట్టారు. దీంతో కల్లు గీత కార్మికులకు మద్దతుగా రాష్ట్ర కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడు అంబల నారాయణ గౌడ్‌తో పాటు సర్దార్ పాపన్న గౌడ్ మోకు దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమన్న, అఖిల భారత గౌడ సంఘం అధ్యక్షుడు నక్క కృష్ణ గౌడలు కార్మికులు చేపట్టిన దీక్షకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంఘం అధ్యక్షుడు అంబల నారాయణ గౌడ్ మాట్లాడుతూ ఒక్క తాటి చెట్టు జీవితకాలంలో మూడ లక్షల రూపాయల విలువ చేసే కల్లు లభిస్తుందని అన్నారు. నాలుగైదు తరాల జనాలకు తాటి చెట్టు పలు రకాలుగా ఉపయోగపడుతుందని అన్నారు. సొసైటి తీర్మానం లేకుండా తాటి చెట్ల నరికివేతకు అనుమతి ఇవ్వడానికి వీలులేదని చట్టం చెబుతున్నా అబ్కారి శాఖ అధికారులు ఎలాపర్మిషన్‌ఇచ్చారనిఆయన ప్రశ్నించారు. రీయల్ ఏస్టేట్ వ్యాపా స్తులకు అమ్ముడు పోయిన అధికారులు చెట్లను వాటి స్థితిగతులను పరిశీలించ కుండానే అనుమతులుఇచ్చారని ఆరో పించారు. దాదాపు మూడువందల కుటుంబాలు జీవనోపాధిని కోల్పోతు న్నాయని అన్నారు. చెట్ల నరికివేతకు పాల్పడిన రీయల్ వ్యాపారి నరికిన చెట్టుకు లక్షా చొప్పున పరిహారంతో పాటు వెయ్యి గజాల స్థలాన్ని సొసైటికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతేగాక ప్రభుత్వం గీత కార్మికులకు ప్రభుత్వ స్థలం కేటాయించి తాటి వనాన్ని పెంచుకోవడానికి అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర మహిళా విభాగపు ఉపాధ్యక్షురాలు బోయపల్లి శ్రీలత గౌడ్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు పాండాల దశరథ గౌడ్,గ్రేటర్ హైదరాబాద్ గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి బండారు అనిల్ గౌడ్, కొర్రెముల కల్లు గీత సొసైటీ అధ్యక్షుడు దర్శన్ గౌడ్, మాజీ ఎంపీటీసీ బుర్రా వెంకటేశ్ గౌడ్, గౌడ సంఘం నాయకులు పల్లె బిక్షపతి గౌడ్, కె. శంకర్ గౌడ్ సిద్దగోని నర్సింహులు గౌడ్, బి. అనిల్ గౌడ్, బైరు పాండు గౌడ్, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



కూల్చిన తాటి చెట్లను పరిశీలిస్తున్న రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షుడు పంబల నారాయణ గౌడ్ తదితరులు.

# కష్టపడి చదవండి.. భవిష్యత్తు గెలవండి



నగదు బహుమతిని అందిస్తున్న ఎమ్మెల్యే శంకర్

**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**కొందుర్గు, ప్రభాతవార్త, జులై7 :** కష్టపడి చదవి బాగా చదివి భవిష్యత్తును గెలుపొంది ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని ఎమ్మెల్యే శంకర్ విద్యార్థులకు సూచించారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఎంశ్రీ పథకం కింద నూతనంగా నిర్మించిన అటల్ టింకరింగ్ సైన్స్ భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం పులుసుమామిడి శివారులో గల కస్తూర్బా గాంధీ పాఠశాలలో అదనంగా నిర్మించిన తరగతి గదులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడే ఏర్పాటు చేసిన వేదికపై ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి ఎన్నో అవకాశాలు కల్పిస్తుందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పాఠశాలలో మౌళిక సదుపాయాల ఏర్పాటుకు కృషి చేస్తానని, అలాగే విద్యార్థులు కూడా మంచి ఫలితాలు సాధిస్తామని ప్రతిజ్ఞ చేయాలని ఆయన కోరారు. గత సంవత్సరం 10వ తరగతిలో మంచి ఫలితాలు సాధించిన పది మంది బాలికలకు ఆయన సొంత డబ్బులను ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున నగదు బహుమతితో పాటు మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీ అనురాధ, ఎంఈవో గాయత్రి దేవి, హైస్కూల్ హెడ్‌మాస్టర్ గోపీనాథ్, కేజీబీవీ ప్రిన్సిపల్ షెకీనా మిస్సీ, విండో చైర్మన్ దామోదర్ రెడ్డి, కొందుర్గు, నందిగామ పార్టీ అధ్యక్షులు ఎ.కృష్ణారెడ్డి, జంగ నర్సింహ్మ, పార్టీ నాయకులు కేకే కృష్ణ, కావలి యాదయ్య, కె.రాములు గౌడ్, మంగులాల్ నాయక్, బొరిగె నరేందర్, పురుషోత్తం రెడ్డి, మల్లేష్ గౌడ్, జితేందర్ రెడ్డి, బాబర్ ఖాన్, కుమారస్వామి గౌడ్, షరీఫా జహంగీర్, వీరేశం, గోవర్ధన్ గౌడ్, రాయికంటి కృష్ణారెడ్డి, ఎ. అంజిరెడ్డి, చేవెళ్లకృష్ణయ్య, రామస్వామి, బోయ రామచందర్‌లతో పాటు ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఫార్మా ప్లాట్లలకు సంబంధించిన పత్రాలపై సంతకం చేయొద్దు



ఆర్డీవోకు వినతిపత్రం అందజేస్తున్న ఫార్మా వ్యతిరేక కమిటీ సభ్యులు

**యాచారం,జులై, ప్రభాతవార్త..**

ప్రభుత్వం ఫార్మా సిటీ లో సేకరించిన భూముల కోసం ఇస్తున్న ప్లాట్స్ గురించి రైతులతో సంతకాలు చేయిస్తున్న ఒప్పంద పత్రాలు మోస పూరితంగా ఉన్నాయని ఫార్మా వ్యతిరేక కమిటీ ఆరోపించారు. సోమవారం కందుకూర్ మండలలో ఫార్మా భూమి నిరసితులకు అందిస్తున్న ప్లాట్ల పత్రాలు అనంతరం తీసుకున్న ఫామ్ లో వేరే ఒప్పందం ఉందని మోసపూరితమని సంతకాలు చేయరాదని ఫార్మా వ్యతిరేక కమిటీ సభ్యులు రైతులను కోరారు. అసైన్మెంట్ భూమి/ పట్టా భూమి, సర్వే నెంబర్, ఎకరాలు, వంటి వివరాలు ఏమి లేవని అన్నారు. ప్లాట్ విస్తీర్ణం కూడా రాయలేదని కేవలం మా భూమికి మీరు నష్టపరిహారం తో ఇచ్చే ప్లాట్ తీసుకునేందుకు అంగీకరిస్తున్నాము. ఇక ముందు దీని గురించి ఎటువంటి కోర్టు కు వెళ్ళాము అని రాయించుకున్నారని ఆరోపించారు. ఈ కాగితాల మీద రైతులు వారు ఇచ్చిన అసైన్మెంట్ భూమి గురించి సంతకం చేసినా అందులో మా భూమి అని రాసారని పేర్కొన్నారు.

కాబట్టి తర్వాత పట్టా భూమి గురించి కూడా ఒప్పుకున్నట్టు చూపించటం వారికి తేలిక అయిందన్నారు. ఇప్పటికీ పట్టా భూములు ఇవ్వని రైతులు గతంలో అసైన్మెంట్ భూములు ఇచ్చారని, ఈ రైతులు కోర్టులో కేసు వేసి స్టే తెచ్చుకున్నారు. ఇప్పుడు ఈ ఒప్పంద పత్రాల మీద సంతకం చేస్తే భవిష్యత్ లో అధికారులు ఈ పత్రాలు చూపించి రైతులని మోసం చేసే ప్రమాదం ఉందనీ దుయ్యబట్టారు. ఇప్పటి వరకు పట్టా భూములు ఇయ్యని రైతులు ఈ పత్రాల పైన సంతకాలు చేయవద్దని తెలియ చేస్తున్నామని పిలుపునిచ్చారు. అంతే కాక కోర్టు లో స్టే ఉన్న భూములకి కూడా ప్లాట్స్ ఇస్తున్నట్టు లిస్టు లో పెట్టారని తెలిపారు. ఇది కోర్టు దిక్కరణఅని ఈ లిస్టులోంచి ఇయ్యని భూముల సర్వే నంబర్లు, రైతుల పేర్లు తొలగించాలని ఆర్ డివో అనంత రెడ్డికి వినతి పత్రం అందజేశినట్లు తెలిపారు. వెంటనే ఇవ్వనిభూములని ప్లాట్స్‌లిస్ట్ లోంచి తీసివేయ్యాలని, ఒప్పంద పత్రాలనికూడా తిరిగి పూర్తిగా సవరించాలని డిమాండ్ చేస్తున్నమన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**–డిసిసి ఉపాధ్యక్షుడు బొలుసని భీమ్ రెడ్డి**

**కుల్కచర్ల, జులై 7, ప్రభాతవార్త :**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులందరికీ సంక్షేమ పథకాలు విరివిగా అందుతున్నాయని డిసిసి ఉపాధ్యక్షుడు భీమ్‌రెడ్డి, మాజీ వార్డ్ నెంబర్ మోత్కూరు వెంకటేష్ అన్నారు. సోమవారం కుల్కచర్ల మండలం మండలకేంద్రంలో శాసనసభ్యులు డి.రామ్మోహన్ రెడ్డి ఆదేశా నుసారం అంగడిబజార్ 13వ వార్డులో లబ్ధిదారుడు బుక్క జావీద్ ఖాజాబీ కి చెందిన ఇందిరమ్మ గృహ నిర్మాణానికి భూమిపూజ చేసి ప నులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఏదో ఒక రూపంలో పలు సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఇంకా అర్హులైనో ఎదలకు మరిన్ని పథకాలు అందబోతు న్నాయని అధైర్య పడకుండా కాంగ్రెస్ పార్టీని బలపరచాలని వారు తెలిపారు. మాజీ ఎంపీటీసీ చెలిమిళ్ళ ఆనందం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కడుమూరి రాంరెడ్డి, ఐలగారికృష్ణయ్య, ఎర్రసత్య నారాయణరెడ్డి, పిట్లమహిపాల్, రషీద్, రుక్మద్దీన్, మహమ్మద్ రఫీ, పాషా పాల్గొన్నారు.



# అక్షరం నేర్పించండి.. అద్భుతాలు సృష్టించండి

**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జులై7 :** అక్షర కిరణాలే దేశ ప్రగతికి ఆభరణాలు.. ఆ ఆభరణాలను ఆవిష్కరించి అరుణ కాంతులను నింపే అందమైన నక్షత్రాలు విద్యార్థులు.. అలాంటి విద్యార్థులకు వారధిగా.. వారి చదువుల బండిని ముందుకు నడిపే సారధిగా సంకల్ప సిద్ధితో ముందుకు సాగుతున్న ఎమ్మెల్యేశంకర్‌మరో అడుగు ముందుకు వేశారు. షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొందుర్గు మండల కేంద్రంలో గల కేజీబీవీ పాఠశాలలో అదనపు తరగతులు, ల్యాబ్ నిర్మాణానికి రూ. 2.30 కోట్లతో ప్రారంభోత్సవం చేశారు. విద్యార్థులకు ప్రమాణాతో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతో ఆయన ఈ ప్రయత్నానికి శ్రీకారం చుట్టారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబర్చిన ఇక్కడి విద్యార్థులు, కళాశాల టాపర్లు, ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఒక్కొక్కరికి ఐదు వేల చొప్పున మొత్తం రూ.50 వేలను సొంత ఖర్చులతో నగదు ప్రోత్సాహకంగా అందజేశారు. పాఠశాల ప్రహరీగోడ నిర్మాణం, సీసీ రోడ్డు లేక ఎదురవుతున్న పరిస్థితులను ఉపాధ్యాయులు వివరించడంతో వాటికి కూడా మంజూరు చేయడం విశేషం. స్థానిక కాంగ్రెస్ నేతలు ఎమ్మెల్యే పిలుపుతో ముందుకు వచ్చి దాదాపు రూ.10 లక్షలకు పైగా విరాళాలను ప్రకటించడం విశేషం.

ఎమ్మెల్యే శంకర్ చేస్తున్న అక్షర యజ్ఞంలో మేము సైతం అంటూ స్థానిక కాంగ్రెస్ నాయకులు గోపాల్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, జితేందర్ రెడ్డిలు పాఠశాల అభివృద్ధికి రూ.5 లక్షల విరాళాన్ని ప్రకటించగా, విద్యార్థులను కలిసేందుకు వచ్చే వారి తల్లిదండ్రుల కోసం కెకె కృష్ణ షెల్టర్ నిర్మాణానికి ముందుకొచ్చారు. పాఠశాల అవసరాల నిమిత్తం మాజీ ఎంపీటీసీ మంజుల మల్లేష్ గౌడ్ లక్ష రూపాయలను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. గిరిజన నేత మంగులాల్ నాయక్ లక్ష రూపాయలు, సింగిల్ విండో చైర్మన్ దామోదర్ రెడ్డి లక్ష రూపాయలను విరాళంగా ప్రకటించారు. కొందుర్గు మండల పార్టీ అధ్యక్షుడు వాష్ రూమ్ నిర్మాణానికి హామీ ఇవ్వగా, రాయికంటి కృష్ణారెడ్డి బ్యాటరీ, ఇన్వెటర్ ఏర్పాటుకు ముందుకొచ్చారు. అదేవిధంగా మరో నాయకుడు వీరేష్ గ్రంథాలయంలో రాక్స్ ఏర్పాటు చేస్తానని ప్రకటించగా, మహిపాల్ రెడ్డి రూ.20 వేల రూపాయలను విరాళంగా ప్రకటించారు.

అనంతరం ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ చిన్నతనంలో విద్య కోసం తాను ఎంతో శ్రమించానని, అటువంటి పరిస్థితి ఇప్పటి విద్యార్థులకు రాకూడదన్న ఉద్దేశంతోనే నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి కంకణం కట్టుకున్నట్లు వివరించారు. ఎంతోమంది విద్యార్థులు మేధస్సు ఉన్నప్పటికీ సరైన చదువులకు నోచుకోలేక, భవిష్యత్తును కోల్పోయిన సందర్భాలు ఉన్నాయని అన్నారు. విద్యతోనే ఏ ప్రాంతానికైనా గుర్తింపు వస్తుందని, ఇందులో భాగంగానే కొందుర్గు మండలంలో ఏకీకృత పాఠశాలను పట్టుపట్టి సాధించినట్లు తెలిపారు. విద్యార్థులు చక్కగా చదువుకొని తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు.



కెజిబివి విద్యార్థులతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## సిసి రోడ్డుకు శంకుస్థాపన

### మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి



స్థానిక నాయకులకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**కొత్తూరు, ప్రభాతవార్త, (జులై7) :** మున్సిపాలిటీ అభివృద్ధిలో మరో కీలక అడుగు పడింది. స్థానిక కస్తూర్బా వసతిగృహం నుండి మహేశ్వరం మండలం పెద్దమ్మ తండా వరకు టీయూఎఫ్ఐడీసీ నిధుల కింద కోటి రూపాయల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. స్థానిక కాంగ్రెస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు జె.సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి పనలు నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ ఈ రోడ్డు ఏర్పాటుతో ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని, ఈ రోడ్డు నిర్మాణానికి సహకరించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తండావాసులు, స్థానిక నాయకులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్‌జెండాను ఆవిష్కరణ



**కడ్తాల్, జులై 7, ప్రభాత వార్త :**కడ్తాల్ మండల కేంద్రంలో సోమవారం 31వఎమ్మార్పీఎస్‌ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కడ్తాల్ మండల శాఖ అధ్యక్షులు అబ్బు రమేష్ ఎమ్మార్పీఎస్‌జెండాను ఆవిష్కరించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి మిఠాయిలు, పండ్లు పంపిణీ పంపిణీ చేశారు. రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుగంటి కృష్ణ, ఎమ్మార్పీఎస్ నాయకులు గురిగిళ్ళ నరేష్, శ్రీకాంత్, మంకీ శ్రీను, ముత్తు కృష్ణ, కాల వేంకటేశ్, రమేష్, మహేష్, పాల్గొన్నారు

## ఘనంగా ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం



**కుల్కచర్ల,జులై7, ప్రభాతవార్త :** కుల్కచర్ల మండల కేంద్రంలో అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ సేవల ను కొనియాడుతూ సుదీర్ఘ పోరాటం వలనే ఎస్సీ వర్గీకరణ జరిగి మాదిగలోని ఉపకులాలకు న్యాయం జరుగు తుందని అన్నారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ 59వ జన్మదిన సందర్భంగా కేక్‌కట్‌చేసి శుభాకాంక్షలుతెలియజేస్తూ స్వీట్లు పంచుకున్నారు పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు నాగన్న వెంకట రాములు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తుప్పలి వెంకటేశం, మండల దళిత సంఘం ప్రధాన కార్యదర్శి గుండుమల్ల నరసింహులు, మాజీ మండల దళిత సంఘం అధ్యక్షులు గజ్జి లక్ష్మయ్య, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్, డబ్బుల సురేష్ ఎంఆర్పిఎస్ సంఘం నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

## అంకుశాపూర్‌లో ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ వేడుకలు

**ఘట్‌కేసర్,జులై7, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ అంకుశాపూర్‌లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సీనియర్ నాయకులు గంగి జగన్ మాదిగ, కప్పరగళ్ల అంజనేయులుల ఆధ్వర్యంలో ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినం జరిపారు. బాబుజగ్జీవన్‌రాం విగ్రహం ఆవరణలో జరిగిన కార్యక్రమంలో గ్రామ నూతన అధ్యక్షులు ఉషిగళ్ల వినోద్ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా మహజననేత పద్మశ్రీఅవార్డు గ్రహీత మంద కృష్ణమాదిగ జన్మదినం అంకుషాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ చేశారు. ఎంఆర్‌పిఎస్ అధికార ప్రతినిధి కప్పరగళ్ల ఆనంద్, ప్రధానకార్యదర్శి గంగి వంశీ, సలహాదారులు గ్యార గోవర్ధన్, గంగి మధు, పోచయ్య, శ్రీకాంత్, కిష్టయ్య, బజార్, సిద్దిరాములు, కృష్ణ, శ్రీనివాస్, అశోక్, నరేశ్, వేణుపాల్గొన్నారు,

## మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం



**కోట్‌పల్లి,జులై 7,ప్రభాతవార్త;** కోట్‌పల్లి మండలపరిధిలోని బార్వాద్ గ్రామంలో గ్రామానికిచెందినకాంగ్రెస్ పార్టీ సీనియం నాయకులుకుక్కిందజంగయ్య మృతి చెందడంతో సోమవారం నాడు కాంగ్రెస పార్టీ నాయకులు బేగరి నర్సి ములు తెలంగాణ శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ అదేశానుసారంమేరకువారి కుటుంబాని పరా మర్శించి తన ప్రగాఢ సాభూతి తెలియజేసి వారి కుటుంబ సభ్యులకు రూ,5 వేలు అందజేశారు. తాండ్ర ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అడుగడుగునా సవాళ్లు

(మొదటిపేజీ తరువాయి)

**జూన్ నుంచి నవంబరు వరకు విష సర్పాల బెడద**

పొలాల్లో జూన్ నుంచి నవంబరు వరకు విష సర్పాల బెడద ఎక్కువగా ఉంటుంది. సాధారణంగా పాములు ఇతరుల కంట పడకుండా

**పాముకాటు లక్షణాలు..**

పాము కటువేసిన ప్రదేశంలో రెండు కోరల గాయం స్పష్టంగా కనిపించి నొప్పి తీవ్రంగా ఉంటుంది. నొప్పి క్రమంగా పైకి వ్యాపిస్తూ తిమ్మిరిగా అనిపిస్తుంది. పాక్షిక పక్షవాతం కారణంగా నాలుక మందమైనట్టు, గొంతు కండరాలు బిగుసుకు న్నట్లు అనిపిస్తాయి. కళ్లు మగతగా శరీరం మత్తుగా ఉండి స్పృహ కోల్పో వచ్చు.

**రక్తపింజర యమ డేంజర్ :** రక్తపింజర పాము కరిస్తే రక్తం గడ్డకట్టే స్వభావం దూరం అవుతుంది. దీంతో శరీరంలో ఎక్కడపడితే అక్కడ రక్తస్రావం అవుతుంది. కడుపులో రక్తస్రావం అయితే రక్త వాంతి కావచ్చు. మూత్రంలో రక్తం పడవచ్చు. కరిచిన చోట, కళ్లల్లో నుంచి రక్తస్రావం కావచ్చు. ఇది చాలా ప్రమాదకరం.

ఉండేందుకే ప్రయత్నిస్తాయి. కాని తమకు భంగం కల్గినా, ప్రమాదం పొంచి ఉందని భావించినా కాటు వేస్తాయి. కోరలతో కాటు వేసి విషాన్ని వెదజల్లుతాయి. ఇది రక్తంలోకి వెళితే తీవ్ర ప్రమాదం జరుగుతుంది. పాము రకాలను బట్టి క్రమంగా శ్వాసకోశ వ్యవస్థ కుప్పకూలవచ్చు. రక్తస్రావం కావచ్చు. షాక్‌లోకి వెళ్లవచ్చు. అవయవాలు విఫలం కావడం లేదా ప్రాణాపాయం కూడా సంభవించవచ్చు.

**తక్షణ వైద్య సాయం ఉండాలి**

పాము కరచిన సమయంలో ఆందోళన చెందవద్దు. చాలామంది ఆందోళనతోనే ప్రాణం మీదకు తెచ్చుకుంటారని వైద్యులు అంటున్నారు.



వంటకు వరుగు మందు పిచికారి చేస్తున్న రైతు (ఫైల్ ఫోటో)

**పురుగుల మందు పిచికారి చేసేటప్పుడు జాగ్రత్తలు ఇవీ...**

పంటల చీడపీడల నివారణలో పురుగుమందుల పిచికారి తప్పనిసరి చేయాలి. పురుగు మందులు పిచికారి చేసేటప్పుడు కనీస జాగ్రత్తలు పాటించ కుంటే అస్వస్థతకు గురయ్యే అవకాశం ఉంది. ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయి. మందులు అవసరమైనప్పుడే కొ నుగోలు చేయాలి వీటిని ఇంట్లో నిల్వ ఉంచడం మంచిది కాదు. పురుగు మందుల ు పిచికారి చేసేటప్పుడు చేతులకు గ్లౌజులు, ముక్కుకు గుడ్డ కట్టుకోవాలి. చాలా మంది రైతన్నలు తెలిసో, తెలియకో మందుల ు చేతితో కలుపుతున్నారు. ఇది మంచి పద్దతి కాదు. పిచికారి చేశాక చేతుల ు సబ్బుతో శుభ్రంగా కడుకోవాలి పిచికారి సమయంలో బిడిలు, సిగరేట్లు తాగరాదు, పొగతో పాటు రసాయనాలు లోపలికి వెళ్లే ప్రమాదం ఉంది. గాలులు వీచేటప్పుడు మందుల ు పిచికారి చేయకూడదు, గాలికి దిశలో పిచికారి చేయాలి.

పాము కరచిన వ్యక్తికి ఇంట్లో వారు ధైర్యం చెప్పాలి. వెంటనే సమీప ఆసుపత్రిలో సంప్రదించండి. పాము కరిచిన వ్యక్తిని ఆసుపత్రికి

**యాంటీ స్నేక్ వీనమ్ ఇంజక్షన్లు అందుబాటులో ఉన్నాయా?**

పాము కాటు వల్ల విష ప్రభావం మొదలైనా, ఆసుపత్రిలో చేరిన తర్వాత విష లక్షణాలు మొదలైనా యాంటీ స్నేక్ వీనమ్ ఇంజక్షన్లు ఏఎస్వీ ఇవ్వడం ఆరంభిస్తారు. శరీరం లోపల ప్రవహిస్తున్న విషాన్ని వీలైనంత త్వరగా నిర్వీర్యం చేయడం చాలా ముఖ్యం. అందుకే వెంట వెంటనే 10 మోతాదుల ఏఎస్వీ ఇంజక్షన్లను ఇస్తారు. వీటిని అన్ని ప్రభుత్వాస్పత్రుల్లోనూ అందుబాటులో ఉండాలి.

తీసుకువచ్చినపుడు ముందుగా స్పృహలో ఉన్నారా, నాడి ఎలా కొట్టుకుంటోంది, బీపీ ఎలా ఉంది, శరీరంలో విషం తాలూకు లక్షణాలు ఏమైనా ఉన్నాయా అనేవి చూస్తారు. విష లక్షణాలు లేనపుడు జాగ్రత్తగా పరిశీలించాల్సి ఉంటుంది. వీరికి రక్తనాళం ద్వారా నెమ్మదిగా సెలైన్ ఎక్కిస్తారు. నోటి నుంచి ఎలాంటి ఆహారం ఇవ్వరు. రైతులు అప్రమ త్తంగా ఉండి కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే వాటి బారిన పడకుండా చూసు కోవచ్చు.

**ఈ జాగ్రత్తలు పాటించండి**

పొలం గట్ల మీద వెళ్లే సమయంలో కర్రతో శబ్ధం చేస్తూ నడవాలి. రాత్రిళ్లు పొలాలకు నీరు కట్టడానికి వెళ్లిన సమయంలో టార్చ్‌లైట్ తీసుకుని వెళ్లాలి.

కొద్దిపాటి జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాల నుంచి తప్పించుకోవచ్చని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. ప నుల ఒత్తిడి, ఏమీ జరగదులే అన్న నిర్లక్ష్య ధోరణి వల్లే ఇలాంటి దుర్ఘటనలు జరుగుతున్నాయని చెబుతున్నారు. పొంచి ఉన్న ప్రమాద పరిస్థితుల్లో ముందస్తుగా మేలుకోవడంతో ప్రమాదాల నుంచి బయటపడవచ్చని వివరిస్తున్నారు. చిన్నపాటి నిర్లక్ష్యానికి బలి అవడమే కాకుండా కుటుంబ సభ్యులకు తీరని శోకం ఎదురవుతుందని అన్నదాతలు మేలుకోవాలని వ్యవసాయ అధికారులు అంటున్నారు.



లాటరీ ద్వారా ప్లాట్లను కేటాయిస్తున్న ఎమ్మెల్యే రంగారెడ్డి, కలెక్టర్ సి.నారాయణరెడ్డి

## పారదర్శకంగా ఫార్మా రైతులకు ప్లాట్లు

**కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశం**

**రంగారెడ్డి అర్బన్, కందుకూరు, జూలై 7 ప్రభాతవార్త:** పారదర్శకంగా, వంద శాతం హక్కులతో ప్రభుత్వం ఫార్మా రైతులకు ప్లాట్లు అందజేస్తుందని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు. కందు కూరు మండలం మీర్ఖాన్ పేట్ రెవెన్యూలో ఏర్పాటు చేసిన లేఅవుట్లో యాచారం, కందుకూరు మండలాల పరిధిలోని 7 గ్రామాలకు చెందిన భూనిర్వాసితులకు సోమవారం లబ్ధిదారుల చేతుల మీదుగా లాటరీ ద్వారా ప్లాట్లను కేటాయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని సదుపాయాలతో లేఅవుట్ను రూపొందించి ప్రభుత్వం రైతులకు విలువైన స్థలాలను అందిస్తుందన్నారు. రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వమే అన్ని ఖర్చులు భరిస్తూ రిజిస్ట్రేషన్ సైతం చేసి ఇస్తుందన్నారు. తెలిపారు. ఇదే లేఅవుట్ నుంచి భవిష్యత్తులో రేడియల్ రోడ్డు వస్తోందని, రైతులు ఎవరూ ప్లాట్లను అమ్ముకోవద్దని కలెక్టర్ సూచించారు. అనంతరం కలెక్టర్ అక్కడే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు. మొదటి రోజు 670 మంది రైతులకు లాటరీ ద్వారా ప్లాట్లను కేటాయించారు. ఈ ప్లాట్ల కేటాయింపు కార్యక్రమంలో టీజీఐఐసీ (తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ) యం.డీ. కె.శశాంక్, ఇబ్రహీంపట్నం, మహేశ్వరం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, సబితాఇంద్రారెడ్డి, జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, ఆర్డీఓలు జగదీశ్వరెడ్డి, అనంతరెడ్డి, డీపీఓ సురేష్ మోహన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ ఆదేశం**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 7, ప్రభాతవార్త :** ప్రజా ఫిర్యాదుల ు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికివచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదుల ు వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారుల ు ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 105 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యల ు కలెక్టర్‌కు విన్నవిస్తూ భూ సమస్య లు, పెన్షన్‌లకు సంబందించి ఫిర్యాదులు సమర్పించారు. ప్రజా ఫిర్యాదుల ు సంబంధిత అధికారులు పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటి ^ప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యల ు పరిష్కరించాలని కలెక్టర్ అధికా రుల ు ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యల ు వివరిస్తూ ఫిర్యాదు దారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. సిఎంఓ ప్రజావాణికి జిల్లా పై వచ్చిన ప్రజా ఫిర్యాదుల ు చెక్ చేసి దరఖాస్తు ఎ ప్రాసెస్‌లో ఉందొ చెక్ చేసి ఆన్లైన్ అప్డేట్ చేయాలనీ కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్‌లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్‌డిఓ వాసు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

**ప్రజావాణికి 62 ఫిర్యాదులు**

**రంగారెడ్డి అర్బన్,జూలై 07,ప్రభాతవార్త:** ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీతతో కలసి స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం



ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్



ప్రజావాణిలో దరఖాస్తులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్

నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు వెంటనే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు రెవెన్యూ శాఖ - 29, ఇతర శాఖలకు - 33, మొత్తం 62 దరఖస్తులు అందాయి.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు,

# ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం

**ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకల్లో నేతల పిలుపు**

**వికారాబాద్, జులై 7, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని బీజేఆర్ చౌరస్తాలో సోమవారం ఎంఆర్‌పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు పి.ఆనంద్ మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భార తీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కొప్పుల రాజశేఖర్ రెడ్డి హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 70 ఏళ్ల కాలంలో మాదిగలకు ఎంతో నష్టం జరిగిందని, ఎంతో అన్యాయానికి గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో వివక్షతకు గురైనారని, ఈ వివక్ష ను తీసేసిన ధీరుడే మంద కృష్ణ మాదిగ అని ఆయన అన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధించి పెట్టినటువంటి అపర భగీరథుడు నరేంద్ర మోడీ అని తెలిపారు. మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు పిల్లికండ్ల ఆనంద్ మాదిగ మాట్లాడుతూ, ఎంఆర్‌పీఎస్ అధినేత పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ 60వ జన్మదినాన్ని జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాలు సుదీర్ఘంగా ఉద్యమాన్ని నడిపిందంటే ఎమ్మార్పీఎస్ లో పనిచేసి ప్రాణాలు సైతం త్యాగం చేసినటువంటి నికార్సైన కార్యకర్తల త్యాగం అని, అలాంటి ఉద్యమ వీరులకు జోహార్లు తెలుపుతూ వాళ్ళ త్యాగం ముందు ఏది కూడా తూగదని అన్నారు.

ప్రజాస్వామ్యబద్ధంగా 30 సంవత్సరాలు ఈ ఉద్యమం ఇంత సుదీర్ఘంగా నడవడానికి సమాజంలో ఉండబడే అన్ని కులాల మద్దతు ఉన్నందువల్లనే ఈ జెండా పేదల పక్షాన నిరంతరం పోరాడుతూనే ఉందని ఉద్ఘాటించారు. రిజర్వేషన్ల వర్గీకరణ సాధించిపెట్టిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మార్పీఎస్ ప్రజా సమస్యల మీద నిరంతరం పోరాడుతూనే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెండ్యాల అనంతయ్య, దళిత సంఘాల నాయకులు జగదీష్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు ఎస్.నర్సింలు, భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు యాస్కి శిరీష, ఆర్టీసీ ఉద్యోగస్తులు గోపాల్, అశోక్, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు శ్యామ్ రాజు మహిళా నాయకురాలు అన్నపూర్ణ,పుష్పలత, పద్మ, సునీత, శ్రీధర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**మేడ్చల్‌లో ...**

**మేడ్చల్, జూలై 7. ప్రభాతవార్త :** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి జన్మదిన సందర్భంతో పాటు ఎమ్మార్పీఎస్ 30 వ వార్సికోత్సవం సందర్భంగా మేడ్చల్ మున్సిపాలిటీలో ఎమ్మార్పీఎస్ జెండావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమ అనంతరం మేడ్చల్ మండల్ ఇంచార్జ్ పరశురాం మాదిగ మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురి నాయకులను మర్యాదపూర్వకంగా సన్మానం చేసి, కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు.

ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు రాఘవేందర్ గౌడ్, పాతూరి సుధాకర్ రెడ్డి, నరేందర్, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు రామచందర్ మాదిగ, యాదయ్య మాదిగ, మేడ్చెల్ కో ఇంచార్జి జీడిపల్లి శివకుమార్, వై బాలనర్సింహ్మ. జిల్లా కార్యదర్శి జీ రామకృష్ణ, వై బాలకృష్ణ, జి రాజుకుమార్, ఆనంద్,బాబు, డి శంకర్, మధుసూదన్, శ్రీను, పద్మారావు, మహేష్, రాజారామ్, వై నర్సింగరావు, రమేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

**దోమలో ఎంఆర్‌పిఎస్ విర్భావ దినోత్సవం**



స్వీట్లు పంచుకుంటున్న నాయకులు

**దోమ,జులై 7 ప్రభాతవార్త :** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవం సందర్భముగ సోమవారం నాడు దోమ మండల కేంద్రములో అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎంఆర్‌పిఎస్ నాయకులు జెండాను ఎగురవేశారు. ఎంఆర్‌పిఎస్ స్తాపించి 31 సంవత్సరాలు గడుస్తున్నందున అంబేద్కర్ విగ్రహం దగ్గర కాంగ్రెస్, బిఆర్ఎస్‌పార్టీ నాయకులతో కలిసి జైబీం జెండాను ఎగుర వేశారు. మాదిగల ప్రత్యేక రిజర్వేషన్ కోసం పోరాటం చేసిన మంద క్రిష్ణ మాదిగ పుట్టిన రోజు సందర్భంగ అన్ని పార్టీ నాయకులతో కలిసి స్వీట్లు అందజేశారు. ఈ కార్యక్రమములో పిఎసిఎస్ చైర్మెన్ యాదవరెడ్డి, కాంగ్రెస్ నాయకులు రాఘవేందర్‌రెడ్డి, మాజిసర్పంచ్ యాదయ్యసాగర్, శాంత్‌కుమార్, మొగులయ్య బిఆర్ఎస్ నాయకులు మాజిసర్పంచ్ రాజిరెడ్డి, పర్గి మార్కెట్‌కమిటి మాజి డైరెక్టర్ దప్పుశేఖర్,దోమ మండల ఎంఆర్‌పిఎస్ అద్యక్షులు బందయ్య, వార్డుమెంబర్ దప్పురమేష్, తదితరులు పాల్గొన్నారు.

**సామాజిక సమానవత్వానికి పునాది వేస్తున్న మాదిగ ఉద్యమం**

**కొత్తూరు, ప్రభాతవార్త, జూలై 7 :** ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కొత్తూరు మండలంలోని ఇన్ముల్‌నర్వ గ్రామంలో ఎమ్మార్పీ ఎస్ నియోజకవర్గ ఇంచార్జి రవికుమార్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగ ఉద్యమమే దళితుల హక్కుల సాధనకు మార్గదర్శకమని, ఎమ్మార్పీఎస్ ఉద్యమం వల్లే రాజకీయాలలో మాదిగలకు గుర్తింపు లభించిందని, సమాజంలో ఉన్న అసమానతలు పోవాలంటే ప్రతి ఒక్కరు ఉద్యమంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, యువజన సంఘాల నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కేశంపేట మండల కేంద్రంలో ..**

**కేశంపేట, జులై 7 ప్రభాతవార్త :** మండలం కేంద్రంలో మరియు మండల పరిధిలోని అల్వాల్ గ్రామంలో గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సమీర్ పటేల్ ఆధ్వర్యంలో మందకృష్ణ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలను పంచుకున్నారు. కేశంపేట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ కేశంపేట మండల అధ్యక్షుడు చిర్ర శీను మాదిగ ఆధ్వర్యంలో మందకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చిర్రా శీను మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సారథ్యంలో తలపెట్టిన ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అణగారిన కులాల ప్రజలకు ఆత్మగౌరవ ప్రతీకగా నిజమైన పండుగ రోజు అని అన్నారు.ఈ యొక్క ఉద్యమంలో ఎంతోమంది అమరులైన మాదిగ అమరవీరులను స్మరించుకున్నారు.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ సారథ్యంలో 30 సంవత్సరాలుగా ఏబిసిడి వర్గీకరణ సాధించుకొనుటకై అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప ఘనత ఎమ్మార్పీఎస్ ఉద్యమం అన్నారు. సమాజంలో మహిళలపై అత్యాచారాలు జరిగిన సమయంలో కుల మత భేదం లేకుండా అత్యాచార బాధితులకు అండగా నిలబడి నేరస్తులను జైల్లో పెట్టించిన ఘనత మందకృష్ణ మాదిగ కే చెందుతుందని అన్నారు.భవిష్యత్తులో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చేపట్టే ఉద్యమాలలో పాల్గొని విద్యాపరంగా,ఉద్యోగ పరంగా,రాజకీయపరంగా హక్కులు సాధించుకునే వరకు పోరాటంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గంజాయి దశరథ్ మాదిగ, పుటోని గూడెం కిష్టయ్య మాదిగ, జరుపుల దాసు నాయక్, గ్యార సురేష్ మాదిగ, మురళీమోహన్ మాదిగ, డోల్ రాజు మాదిగ, రామచంద్రయ్య మాదిగ, కళ్ళు సాయిలు, ఎం యాదయ్య, రమేష్, మల్లేష్ పంతులు, రాములు, చింటూ, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకుంటున్న ఎమ్మార్పిఎస్ నాయకులు

## నూతన తహశీల్దార్, కమిషనర్‌కు సన్మానం

**మేడ్చల్, జూలై 7. ప్రభాతవార్త :** మేడ్చల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు హరినాథ్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సభ్యులు సోమవారం మేడ్చల్ నూతన తహసీల్దార్ భూపాల్, నూతన మున్సిపల్ కమిషనర్ చంద్ర ప్రకాష్ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు నూతనంగా బాధ్య తలు స్వీకరించిన అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



మేడ్చల్ ప్రాంత అభివృద్ధిలో మరియు ప్రజా సమస్యల పరి ష్కారంలో అధికారులు సమన్వ యంతో కృషి చేయాలని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు హరినాథ్ ఆకాం క్షి ంచారు. స్థానిక సమస్యలను అధి కారులకు దృష్టికి తీసుకెళ్లేందుకు, వాటి పరిష్కారానికి ప్రెస్ క్లబ్ ఎల్ల ప్పుడూ సహకరిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు మురళీధర్, ప్రెస్ క్లబ్ సభ్యులు మల్లారెడ్డి, సంగయ్య, లక్ష్మణ్, భాస్కర్, శివ, పరమేష్, వెంకట్‌రెడ్డి, మహేష్, బిట్టు ు పాల్గొ న్నారు.

## అక్కడ అదో గ'మ్మత్తు'

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహిస్తున్నారు. కోటపల్లి మధ్యతరహా ప్రాజెక్టులో రెండేండ్ల క్రితం నలుగురు పర్యాటకులు బోటింగ్ చేస్తూ మృతిచెందారు. దాంతో అక్కడ కొంతకాలం పాటు అనుమతులు నిలిపివేశారు. ఇదే క్రమంలో సర్పన్‌పల్లి ప్రాజెక్టులో ఉన్న రిసార్టులో కూడా అక్రమంగా బోటింగ్ నిర్వహిస్తున్నారు. ఈ రిసార్టు బడా బాబుల నిర్వహణలో ఉన్నట్లు పత్రికల్లో అనేక కథనాలు వెలువడినా యంత్రాంగం తీసుకున్న చర్యలు శూన్యమేనని స్థానిక రైతులు ఆరోపిస్తున్నారు. టూరిజం, నీటి పారుదల శాఖల అనుమతి లేని బోటింగ్ నిర్వహణలపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. రెండు రోజుల క్రితం సర్పన్‌పల్లి ప్రాజెక్టులో రిసార్టులో జరిగిన ప్రమాదంలో ఇద్దరు పర్యాటకులు నీట మునిగి చనిపోయారు. మృతిచెందిన కుటుంబాలకు తగిన న్యాయం చేయడంలో పాలకులు, అధికారులు విఫలం చెందారని పర్యాటకులు మండిపడుతున్నారు. ఇక్కడ సాధారణ బోటింగ్ చేయాలంటే ఒక్కొక్కరికి రూ.500 (20 నిముషాలు మాత్రమే), ఇద్దరికి రూ.800 నిర్ణయించారు. మోటారు బోట్‌కు రూ.2 వేల చొప్పున వసూలు చేస్తున్నారు. హోమ్ బోటింగ్‌లో ఎంజాయ్ చేయాలంటే భారీ ఎత్తున డబ్బులు వసూలు చేస్తారు. రాత్రిపూట బోట్‌లో పార్టీలు జరుగుతుంటాయి. రాత్రంతా ప్రాజెక్టులో బోట్ చక్కర్లు కొడుతూ తిప్పుతారు. బోట్‌లో ఉన్నవారికి మందు, విందు కావాలంటే వాకీటాకీలో సమాచారం ఇస్తారు. వెంటనే రిసార్టు వద్ద ఉన్న మరో చిన్న బోట్ ద్వారా సిబ్బంది వాటిని తరలిస్తారు. ప్రాజెక్టును ఇలా దుర్వినియోగం చేస్తూ రైతులకు తీరని అన్యాయం చేస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఒకప్పుడు వికారాబాద్ ప్రాంతం స్వచ్ఛమైన వాతావరణానికి నెలవుగా ఉండేది. ఇప్పుడు హైదరాబాద్ వంటి దూర ప్రాంతాల వారికి ఎంజాయ్ చేసేందుకు అనుకూలమైన ప్రాంతంగా మారిందని విమర్శలు వస్తున్నాయి. ఈ రిసార్టు ఒక్కటే కాకుండా చుట్టూ విస్తరించివున్న అనేక రిసార్టులను ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ చేసుకుని ఇక్కడ కల్చర్ పాడు చేస్తున్నారని ప్రజాసంఘాలు మండిపడుతున్నాయి. డ్రగ్స్, గంజాయికి అడ్డాగా మారిన పలు రిసార్టులపై పోలీసులు దాడులు చేసిన దాఖలాలు కనిపించడం లేదు. మూడేండ్ల క్రితం ఓ రిసార్టులో బోటింగ్ నిర్వహించేందుకు రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన ఆరుగురు ఎస్పీలు రావడం విమర్శలకు దారి తీసింది. రాత్రిపూట బోటింగ్ చేస్తూ విహరించడాన్ని స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేశారు. కానీ అప్పట్లో ఓ ప్రజాప్రతినిధి వ్యవహారాన్ని బయటకు రాకుండా జాగ్రత్త పడ్డారు. ఏదేమైనా సీఎం జిల్లాలో చీకటి వ్యాపారాలు, ఇల్లీగల్ దందాల నిర్వహణపై యంత్రాంగం ఉక్కుపాదంతో అణిచివేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## నప్రజల నమ్మకాన్ని వమ్ము చేయద్దు

(మొదటి పేజీ తరువాయి)

ప్రజావాణిలో 102 దరఖాస్తులు అందాయని తెలిపారు. ప్రజావాణిలో ఆర్జీదారుల నుండి అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి,డీఆర్వో హరిప్రియలతో కలిసి అదనపు కలెక్టర్ రాధిక గుప్తా దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, దరఖాస్తుల పరిశీలనలోఎలాంటి జాప్యం ఉండకూడదని అన్నారు. ఎంతో వ్యయ ప్రయాసకోర్చుకుని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి ఆర్జీదారులకు ఎందుకు తిరస్కరిస్తున్నామనే విషయాన్ని తప్పనిసరిగా వివరించాలని తెలిపారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్‌లైన్ వెంటవెంటనే నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కీసర ఆర్డీవో ఉపేందర్ రెడ్డి, వివిద శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మా సిటీ రైతులకు న్యాయం చేసింది మేమే

(మొదటి పేజీ తరువాయి)

నాయకత్వంలో, భూములు కోల్పోయిన రైతులకు పట్టాలు పంపిణీ చేశారు. ప్రస్తుతం ఆ పట్టాలకు ప్లాట్ నంబర్లు కేటాయించారు.సందర్భంలో కందు కూరు మండల టీఆర్ఎస్ నేతలు మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## భార్య మందు మానమందని డ్రైవర్ ఆత్మహత్య

(మొదటి పేజీ తరువాయి)

పగులగొట్టి లోపలికి వెళ్లగా అప్పటికే అతను మృతిచెందినట్లు గుర్తించాడు. పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు చేరుకొని పరిశీలించారు. కుటుంబ కలహాల కారణంగా మనస్థాపానికి గురై నరసింహ ఆత్మహత్య చేసుకొని ఉండవచ్చని అను మానం వ్యక్తం చేశారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు శామీర్‌పేట్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి సహకరిస్తాం

**మేడ్చల్ కమిషనర్‌కు బీజేపీ నేతల హామీ**

**మేడ్చల్, జూలై 7. ప్రభాతవార్త :** మేడ్చల్ మున్సిపాలిటీకి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మేడ్చల్ తహసీల్దార్ భూపాల్, మున్సిపల్ కమిషనర్ చంద్రప్రకాష్‌రెడ్డిని మేడ్చల్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షురాలు శైలజ హరినాథ్ మున్సిపాలిటీ పరిధిలోని పలు అభివృద్ధి పనులు, ప్రధాన ప్రజా సమస్యలు, వాటి పరిష్కారంపై నూతన అధికారులతో చర్చించారు. ప్రజలకు మెరుగైన సేవలను అందించడానికి బీజేపీ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని, మున్సిపాలిటీ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి పూర్తి సహకారం అందిస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మాజీ సర్పంచ్ తాళ్ళపల్లి మురళీధర్ గుప్త, బీజేపీ సీనియర్ నాయకులు పాతూరి సుధాకర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర బీ సీ మోర్చ ప్రధాన కార్యదర్శి కాలేరు రామోజీ వంజరి, మేడ్చల్ మున్సిపాలిటీ బీజేపీ ప్రధాన కార్యదర్శులు కానుకంటి వంశీ విజయ్ వంజరి, నాయకులు సర్వేశ్వర రెడ్డి, మైసరి రాజు వంజరి, లవంగ శ్రీకాంత్, మల్లాది హేమలత రెడ్డి, దోసడి రామచంద్ర రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, రాగం అర్జున్, బట్టు నాగేశ్వర్ రావు, అవినాష్ చారీ, రతన్ రాథోడ్, బండి విష్ణు గౌడ్, సాకరబోయిన వెంకటేష్, మామిళ్ళ నర్సింగ్ రావు, డీ. సాయి, గోపు నాగరాజు, జకట బాబు రాజు, సాదామణి నరేందర్, అర్జున్, దగ్గు రాజు, బొక్క సురేందర్ రెడ్డి, బచ్చు కృష్ణ ప్రియ మల్లారెడ్డి, అనిత, శోభా, పికెట్ మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## మోత్కుపల్లిలో కొత్త బోర్ మోటర్

**కోట్‌పల్లి, జూలై 7, ప్రభాతవార్త;** కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామంలో గత వారం రోజుల కిందట బోర్ మోటర్ రిపేర్ కావడంతో గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా వెంటనే గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి బోర్ మోటర్‌కు మరమ్మతులు చేయించి బోర్ ఫిటింగ్ చేశారు. కానీ అది రెండు రోజుల్లో మళ్ళీ బోర్ మోటర్ రిపేర్ కావడంతో సోమవారం నాడు ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా కొత్త మోటర్ కొనుగోలు చేసి ఫిటింగ్ చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో కారోబార్ అశోక్ తదితరులు ఉన్నారు,

## ఆలయ భూములు కాపాడాలని ఎమ్మెల్యేకు వినతి

**రంగారెడ్డి అర్బన్ ,జూలై07,ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలంలోని ఆర్కపల్లి ఆలయ భూములు కాపాడాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సోమవారం గ్రామస్థులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాడ్గుల మండలంలోని ఆర్కపల్లి హనుమాన్ దేవాలయ భూముల్ని కాపాడాలని కోరుతూ కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి కి సోమవారం గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. గ్రామంలోని హనుమాన్ ఆలయ 33 ఎకరాల 20 గంటలు భూమి ఉన్నది. అయితే గతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొంతమంది అధికారులతో కుమ్మక్కై కాజేయాలని ప్రయత్నించారు. అయితే ఇబ్రహీంపట్నం ఆర్డిఓ పూర్తి సమాచారం లేకుండా తప్పుడు ఓఆర్‌సి జారీ చేశారు.ఆ ఓఆర్‌సి ని రద్దు చేయాలని గ్రామస్తులు న్యాయ పోరాటం చేస్తూనే సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.అప్పుడు తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తప్పుగా జారిచేసిన ఓఆర్‌సిని తక్షణమే రద్దు చేయాలని ఆదేశించారు. నెలలు గడుస్తున్న ఓఆర్‌సి రద్దు చేయకపోవడం పట్ల అనుమానంతో మరొక్కసారి ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే ఇబ్రహీంపట్నం ఆర్డిఓ అనంతరెడ్డిని ఫోన్ చేసి ఓఆర్‌సి రద్దు విషయంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు భటు కిషన్‌రెడ్డి,సిర్స వాడ శ్రీనివాస్ ప్రజాపతి,కల్లు తిర్పతిరెడ్డి,శివలింగం,అంతిరెడ్డి, రామకిషన్, శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా ఐక్యత ఫౌండేషన్ సేవలు

**- చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి**

**ఆమనగల్లు, జూలై 7, ప్రభాతవార్త :** పేదల ప్రజలకు అండగా నిలబడాలనే లక్ష్యంతో ఐక్యత ఫౌండేషన్ ఆవిర్భవించిందని ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. విద్య, వైద్యం, ఉపాధి కల్పన కొరకు ఐక్యత నిరంతరం సేవలందిస్తుందని, కల్వకుర్తి ప్రాంత ప్రజల అభివృద్దే ధ్యేయంగా ఫౌండేషన్ ముందుకు సాగుతుందన్నారు. కల్వకుర్తి పట్టణంలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరం సోమవారం నాటికి మూడవ రోజుకు చేరుకుంది. ప్రముఖ ఆప్తామాలజిస్టులు శిబిరంలో పాల్గొని కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు. కాగా మూడవరోజు 700మంది హాజరుకాగా వారిలో 550 మందికి కంటి పరీక్షలు చేశారు. అందులో అవసరమైన 350 మందికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణి చేశారు.